# పాఠ్య ప్రణాళిక

- ఉపాధ్యాయుని పేరు : కె. సురేష్
- విషయము : సాంఘిక శాస్త్రము
- తరగతి : 7 వ తరగతి
- పాఠ్యాంశము : 7.11 ఫ్యాక్టరీలో ఉత్పత్తి-కాగితపు పరిశ్రమ
- పాఠశాల పేరు : జి. ప. ఉ. పాఠశాల (బాలురు), శ్రీకాళహస్తి
- తేది : అక్టోబరు
- కాలం : 40 నిమిషాలు
- పీరియడ్లు : 05

| క్ర. సం. | సోపానాలు | బోధనాభ్యసన ప్రక్రియ | మూల్యాంకన సాధనాలు | మూల్యాంకన ఆధారాలు |
|---|---|---|---|---|
| 1 | మేధోమథనం | *మొత్తం తరగతి కృత్యం:-*<br>"ఫ్యాక్టరీలో ఉత్పత్తి - కాగితపు పరిశ్రమ" అనే పాఠ్యాంశం ఆధారంగా ఆలోచింప చేసే ప్రశ్నలు అడుగుతాను (కొన్ని చిత్ర పటాలను చూపిస్తూ)<br>1. వృత్తి పనివాళ్ళు వస్తువులను తయారు చేస్తారు. వీటిని చేతి వృత్తులు అంటారు. యంత్రాలతో వస్తువులను తయారు చేయడాన్ని ఎమంటారు?<br>2. యంత్రాలతో వస్తువులను తయారుచేసే ప్రదేశాన్ని ఏమంటారు?<br>3. పరిశ్రమలను మీ ప్రాంతంలో ఎమని పిలుస్తారు?<br>4. మీకు తెలిసిన ఫ్యాక్టరీల పేర్లు కొన్నింటిని తెల్పండి.<br>5. మనం వాడుతున్న పుస్తకాలు, వార్తాపత్రికలు, మొదలయినవి దేనితో తయారుచేసున్నారు?<br>పై ప్రశ్నలకు పిల్లలు చెప్పే సమాధానాలను నల్లబల్లపై వ్రాసి చెప్పబోయే పాఠ్యాంశాన్ని "ఫ్యాక్టరీలో ఉత్పత్తి - కాగితపు పరిశ్రమ" అని నల్లబల్లపై రాస్తాను. | <br>పరిశీలన | <br>టీచర్ ప్లానర్ |
| 2 | విషయ అవగాహన కోసం కృత్యాలు (చర్చనీయాంశాలు) | తరగతిలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా జట్లు చేస్తాను. ఒక జట్టులో 4లేదా 5 మంది ఉండేలా చూస్తాను. ఒక్కొక్క జట్టుకూ ఒక్కొక్క చర్చనీయాంశము కేటాయిస్తాను.<br>✓ మీరు ఎప్పుడైనా ఏదైనా ఫ్యాక్టరీని చూశారా? దాన్ని గురించి వివరించండి.<br>✓ మీ ఊహా శక్తిని ఉపయోగించి, మీరు చూసిన ఫ్యాక్టరీ చిత్రాన్ని గీయండి. ఆ ఫ్యాక్టరీలో ఏం జరుగుతుందో 300 పదాల్లో వివరించండి.<br>✓ కాగితం పరిశ్రమ గురించి మీరెప్పుడైనా విన్నారా? చూశారా? కాగితం తయారీ, వినియోగం గురించి తరగతి గదిలో చర్చించండి. | <br>జట్టుపని | <br>పిల్లల డైరీ |

| క్ర. సం. | సోపానాలు | బోధనాభ్యసన ప్రక్రియ | మూల్యాంకన సాధనాలు | మూల్యాంకన ఆధారాలు |
|---|---|---|---|---|
| 2 | విషయ అవగాహన కోసం కృత్యాలు | • కాగితపు పరిశ్రమకు అతి ముఖ్యమైన ముడి పదార్థాలను తెలుసుకుని ఒక పట్టిక తయారుచెయ్యండి.<br>• విద్యుచ్ఛక్తిని ఒక ముడిసరుకుగా భావించవచ్చా? కారణాలను తెలపండి.<br>• మీకు తెలిసిన ఫ్యాక్టరీల గురించి మీ ఉపాధ్యాయునితో చర్చించండి.<br><br>**భావనలను నల్లబల్లపై రాయాలి. తరువాత ఎంపిక చేసిన ఈ విషయాలను (భావనలను) జట్లలో చర్చింప చేసి వారియొక్క వ్యక్తిగత నోట్ పుస్తకాలలో, ఈ ముఖ్యాంశాలకు చెందిన ప్రశ్నలను, వాటికి సమాధానాలను రాసుకొని జట్లవారీగా ప్రదర్శించాలి. జట్లవారీగా చెప్పిన సమాధానాలను నల్లబల్లపై రాసి, కీలక ప్రశ్నలకు విద్యార్థులు చెప్పిన సమాధానాలను పోల్చాలి. వివరించాలి.<br>పారిశ్రామిక విప్లవం కార్మిక వర్గానికి ఏ విధమైన ఉపయోగమో వివరించాలి.** | <br><br>**పరిశీలన** | <br><br>**టీచర్ ప్లానర్** |
| 3 | సామర్థ్యాల వర్ధనం – ప్రశ్నించడం ప్రతిస్పందించడం | **విద్యార్థులు అందురూ వ్యక్తిగతంగా క్షుణ్ణంగా చదవమని చెప్పి అర్థంకాని పదాలను నోట్ పుస్తకంలో రాసుకోమనాలి. తరువాత వారు వ్రాసుకున్న కష్టమైన అర్థంకాని పదాలను విద్యార్థులచే చెప్పించే ప్రయత్నం చేస్తాను, పిల్లలు చెప్పిన సమాధానం సరికాకపోతే నేను వివరిస్తాను.**<br>**○ ముడి సరుకులు – కాగితపు పరిశ్రమలు – కనుమరుగవుతున్న వెదురు – కాగితం తయారీ ప్రక్రియ – ఐదు దశలు ముక్కలు చేయడం, కలప గుజ్జు తయారీ, గుజ్జును పరచడం, ఒత్తి పెట్టడం, కటింగ్, - బ్యాచ్ ల వారీగా పని – పని గంటలు – షిఫ్టులు – కాగితం అమ్మకాలు – కాగితపు పరిశ్రమలో పని – కాగితపు పరిశ్రమ ఎవరి సొంతం -కాలుష్యం**<br>○ కాగితపు చుట్టలమీద బ్యాచ్ నెంబరు, లేబుల్ వేయడం ఎందుకు అవసరం?<br>○ కాగితపు పరిశ్రమ రాత్రి, పగలు ఎందుకు పనిచేస్తుందని భావిస్తావు? దీనిని వ్యవసాయపు పనులతో పోల్చండి.<br>○ ఫ్యాక్టరీ గేటు వద్ద సెక్యూరిటీ గార్డు ఎందుకు ఉంటాడు? వాచ్ మన్ లాగా నువ్వు నటించి చూపగలవా? ఈయన ఎవరిని లోపలికి అనుమతిస్తాడు? ఎవరిని అనుమతించడు. | <br>**జట్టుపని**<br> | <br>**పిల్లల డైరీ**<br> |

<table>
<tr><th>క్ర. సం.</th><th>సోపానాలు</th><th>బోధనాభ్యసన ప్రక్రియ</th><th>మూల్యాంకన సాధనాలు</th><th>మూల్యాంకన ఆధారాలు</th></tr>
<tr><td>3</td><td>పాఠ్యాంశాన్ని చదవడం – ప్రశ్నించడం ప్రతిస్పందించడం</td><td>⊕ సబ్ కాంట్రాక్ట్ విధానం – వర్తక శ్రేణులు గురించి తెలుసుకోండి.<br>⊕ కార్మికుల వేతన అభివృద్ధి పారిశ్రామిక ఉత్పత్తిని ఎలా ప్రభావితం చేస్తుంది?<br>⊕ ఫ్యాక్టరీలలో పని పరిస్థితులను మెరుగుపరచాలని అనుకోంటున్నావా?</td><td><br>పరిశీలన</td><td><br>పోర్టు ఫోలియోలు</td></tr>
<tr><td>4</td><td>సమకాలీన అంశాలపై ప్రతిస్పందన- ప్రశ్నించడం</td><td>ప్రస్తుతం మన పాఠ్యాంశానికి సంబంధించిన సమకాలీన అంశాలపై అనుబంధ ప్రశ్నలు పిల్లలచేత అడగ నివ్వాలి. లేదా ఈ సామర్థ్యాన్ని విద్యార్థులలో సాధించడానికి కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వివరిస్తాను. చర్చిస్తాను. అవి సమకాలీన అంశాలను ప్రతిబింబించాలి.<br><br>మనం కాగితాన్ని బాగా వాడితే, మనం కూడా చాలా అడవులను నరకవలసి వస్తుంది లేదా ఆహారపు పంటలు పండించే ప్రాంతాన్ని తగ్గించాల్సి వస్తుందని నువ్వు భావిస్తున్నావా? తరగతి గదిలో చర్చించు.<br>➤ పరిశ్రమలో శాశ్వత, తాత్కాలిక, దినసరి కార్మికులు ఎందుకు అవసరం?<br>➤ తాత్కాలిక కార్మికులకు ఏయే సమస్యలు ఉంటాయని నువ్వు భావిస్తున్నావు?</td><td><br>జట్టు కృత్యాలు</td><td><br>పిల్లల డైరీ</td></tr>
<tr><td>5</td><td>విషయావగాహన సమాచార నైపుణ్యాలు</td><td>➤ విద్యార్థులను జట్టుగా చేస్తాను. “మీ అభ్యసనను మెరుగుపరుచుకోండి.” అనే అంశం క్రింద విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన ప్రశ్నలపై చర్చ చేయాలి.<br>➤ మీకు దగ్గరలోని పరిశ్రమలను సందర్శించి క్రింది సమాచారాన్ని సేకరించి, చార్టుపై నమోదు చేసి మీ తరగతి గదిలో ప్రదర్శించండి. చర్చించండి.<br>
<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>ఉత్పత్తి</th><th>పరిశ్రమ పేరు</th><th>ముడిపదార్థం</th></tr>
<tr><td>1.</td><td>చెప్పులు</td><td>చెప్పుల పరిశ్రమ</td><td>తోళ్ళు</td></tr>
<tr><td>2.</td><td></td><td></td><td></td></tr>
</table></td><td><br>జట్టు కృత్యాలు<br>ఇంటి పని</td><td><br>సంఘటన రచన<br>పిల్లల డైరీ</td></tr>
</table>

| క్ర. సం. | సోపానాలు | బోధనాభ్యసన ప్రక్రియ | మూల్యాంకన సాధనాలు | మూల్యాంకన ఆధారాలు |
|---|---|---|---|---|
| 6 | పట నైపుణ్యాలు ప్రాజెక్టు పని ప్రశంస సునిశితత్వం | ❖ మీ ప్రాంతంలో కాలుష్యానికి కారణమయ్యె కొన్ని ఫ్యాక్టరీలను మీరు గమనించే ఉంటారు. ఒక వేళ గమనించె ఉండక పోతే అలాంటి కాలుష్య కారక ఫ్యాక్టరీని ఊహించండి. దాన్ని గురించి స్థానిక వార్తాపత్రిక సంపాదకునికి వివరాలతో లేఖ రాయండి. తరగతి గదిలో చర్చించండి.<br>❖ ఆంధ్ర ప్రదేశ్ లోని కాగితపు పరిశ్రమల్లో పనిచేయడానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ఎందుకు వస్తున్నారో ఆలోచించండి. |  |  |
| 7 | మైండ్ మ్యాపింగ్ | కలపను పరిశ్రమలోకి తెస్తారు → కలపను చిన్న ముక్కలుగా చేస్తారు → కలపను గుజ్జుగా చేస్తారు → ద్రవరూప గుజ్జును సుభ్రపరిచి రంగులు కలుపుతారు. → గుజ్జును ఆరబెడతార. → ప్రెసింగ్ రోలింగ్ చేసి శుభ్రం చేస్తారు. → కటింగ్ చేస్తారు → మార్కెట్ కు తరలిస్తారు. | <br>పరిశీలన | <br>పిల్లల నోటుపుస్తకాలు |
| 8 | సామర్థ్యాల వారీగా పిల్లల ప్రగతి నమోదు | **వివిధ మూల్యాంకన సాధనాల ద్వారా పిల్లల ప్రగతి నమోదు చేయుట**<br>➤ యంత్రాలు, ముడి సరుకులు, శక్తి(విద్యుత్) నీరు. ఉత్పత్తి, కర్మికులు, మేనేజర్లు, మార్కెతు, యజమానులు మొదలగు అంశాలను ఉపయోగిస్తూ పారిశ్రామిక ఉత్పత్తి ప్రధాన లక్షణాలను సంగ్రహంగా తెలపండి. | <br><br>నమోదు పత్రాలు | <br><br>పిల్లల నోట్ పుస్తకాలు |

| క్ర. సం | పేరు | పని | అనుభవం | ఆదాయం | ఇతర ప్రయోజనాలు |
|---|---|---|---|---|---|
| 1. | ఆనంద్ | | | | |
| 2. | ఉమర్ | | | | |
| 3 | పుష్ప | | | | |


# కీలక పదాలు






















1. ప్లాట్ ఫారం :- చదునైన విశాల ప్రదేశం. కాగితపు పరిశ్రమలో కలపను నిల్వ చేసే ప్రదేశం.
2. కన్వేయర్ బెల్టు :- ఒక ప్రదేశం నుంచి వస్తువులను ఇంకొక ప్రదేశానికి తీసుకెళ్ళడానికి ఉపయోగించే కదులుతూ ఉండే వెడల్పాటి బెల్టు.
3. ఫైబర్ లైన్ :- కాగితపు పరిశ్రమలో ముక్కలు సన్నని గుజ్జుగా మార్చే పెద్ద పాత్ర లాంటి నిర్మాణం.
4. లేబుల్ :- వస్తువుపై అంటించిన, తయారీ వివరాలతో కూడిన స్లిప్పు.
5. అలవెన్సు :- అధిక పనులకు కార్మికులకు ఇచ్చే ప్రోత్సాహం.
6. బోనస్ :- పరిశ్రమ అధిక లాభాలను పొందినప్పుడు లాభాలలో కొంతభాగాన్ని కార్మికులకు ఇవ్వడం.
7. గణకులు :- పరిశ్రమలో ఆదాయ, వ్యయాలను లెక్కించే వారు.
8. ముడిసరుకులు :- ఒక వస్తువును తయారుచేయడానికి అవసరమైన పదార్థాలు.

ఉపాధ్యాయుని సంతకం | ప్రధానోపాధ్యాయుని సంతకం | సందర్శకుల సంతకం

# నోట్స్